క్లుప్తంగా

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

నందవరం : రెవెన్యూ అధికారులు, సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో అధికారులు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రీ సర్వే చేపట్టిన గ్రామలల్లో భూ సమస్యలు, సర్వే, ఆర్ఓఆర్ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌డీటీ మహేష్, డీటీ శశిశేఖర్‌రావు, ఆర్ఐ రవీంద్రరెడ్డి, గణాంకాల అధికారి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడికి చేయూత


అనారోగ్యంతోనున్న మిత్రుడికి ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

ఎమ్మిగనూరుటౌన్: తమతో పాటు 1995 సంవత్సరంలో బీఈడీ చేసిన పట్టణానికి చెందిన కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో స్నేహితులందరూ కలిసి ఆర్థిక సాయం చేసి చేయూతనందించారు. శుక్రవారం ఎస్‌బీవీఆర్ బీఈడీ కళాశాల 1995 బ్యాచ్‌లో చదువుకున్న తోటి మిత్రుల వద్ద నుంచి సేకరించిన రూ.55వేల ఆర్థిక సహాయాన్ని ఉపాధ్యాయుడు లక్ష్మయ్య, గోనెగండ్లకు చెందిన దరగల మాబు అందజేశారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న మిత్రుడికి చేయూతనిచ్చి ఆదుకోవాలని వారు ఈసందర్భంగా కోరారు.

ఆలయ అభివృద్ధికి విరాళం


దాతకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేస్తున్న దృశ్యం

కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరుకుంద గ్రామంలో వెలసిన ఈరన్న స్వామి దేవాలయం వద్ద జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణ వాస్తవ్యులైన శ్రీమతి శివమ్మ రూ.50వేలను నగదు రూపంలో అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలను చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలను, పూలమాల, స్వామి వారి శేష వస్త్రాలు, లడ్డులను, బాండును, ఫోటోను అందజేశారు. ఆలయ అభివృద్ధికి భక్తులు విరివిగా విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని డీసీ కోరారు.

శ్రీమఠానికి రూ.లక్ష ..

మంత్రాలయం రూరల్ : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంపూర్ణ సేవ కోసం బెంగళూరుకు చెందిన ఎం. మంజునాథ్ అనే భక్తుడు రూ.లక్ష విరాళం అందజేసినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు శేషవస్త్రం, రాఘవేంద్రుల జ్ఞానపికను అందించి ఆశీర్వదించారు.

పల్లకోత్సవాన్ని విజయవంతం చేద్దాం

కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా చివరి సోమవారం స్వామి వారి పల్లకీ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిద్దామని డిప్యూటీ కమిషనర్ వాణి పిలుపునిచ్చారు. పల్లకీ మహోత్సవంపై శుక్రవారం కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామస్తులు, వైదిక కమిటీ సభ్యులతో ఉత్సవం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై చర్చించారు. సమావేశంలో ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, మహదేవస్వామి, ముఖ్య అర్చకుడు నాగరాజ్‌స్వామి, వేద పండితుడు మోహన్ శర్మ, మాజీ డైరెక్టర్ కోట్రేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఈరన్నస్వామి సన్నిధిలో జడ్జి


స్వామిని దర్శించుకున్న పెనుగొండ జడ్జి

కౌతాళం: ఉరుకుంద ఈరన్నస్వామిని పెనుగొండ సివిల్ జడ్జి మసాలా బుజ్జప్ప కుటుంబ సమేతంగా శుక్రవారం తరలివచ్చి దర్శించుకున్నారు. వారికి ఆలయ డిప్యూటి కమిషనర్ వాణి, ప్రధాన అర్చకుడు ఈరప్పస్వామి ఆలయ సిబ్బంది స్వాగతం పలికి స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించారు. పూలమాల శాలువతో సన్మానించారు.

పుస్తకావిష్కరణ

నందవరం : మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న బాల సాహిత్యవేత్త బాలబంధు డాక్టర్ గద్వాల సోమన్న రచించిన మేఘమాల పుస్తకావిష్కరణ శుక్రవారం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రధానోపాధ్యాయులు జాన్సన్, గ్రామ సర్పంచ్ లక్ష్మి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారు.


ఆదోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో జెండాకు వందనం చేస్తున్న ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు, పోలీసులు


భీమా ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల సెక్రటరీ పి.ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి


కౌతాళంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అమరేష్


కౌతాళం పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ అశోక్‌కుమార్ ..


రెవెన్యూ కార్యాలయం ఎదుట జెండా ఎగరవేస్తున్న తహసీల్దార్


ఉరుకుంద ఈరన్న కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించిన ఈఓ వాణి

ఘనంగా జెండా పండుగ

- ఊరూరా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్, అధికారులు

ఆదోని రూరల్: ఆదోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అధ్యక్షత వహించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సబ్‌కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో సమర యోధుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

- పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్, సబ్‌జైలులో సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జనార్దన్, భీమా ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సెక్రటరీ పి.ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, తాలూకా స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయులు, పెద్దతుంబళం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మహేష్‌కుమార్, ఇస్వీ పోలీస్ స్టేషన్‌లో డాక్టర్ నాయక్‌ల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.
- రెండో అదనపు జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి పి.జె.సుధ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు శ్రీరాములు, జీవన్‌సింగ్, వీరేష్ పాల్గొన్నారు.
- **ఆదోని సెంట్రల్:** ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ మురళీ మోహన్ అధ్యక్షతన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జెండాను ఎగర వేశారు. ఎన్‌సీసీ విద్యార్థుల చేత గౌరవ వందనం స్వీకరించారు. ఇటీవల పోలీసు ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఏఎస్పీ బైరామ్ పెద్దయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.
- పురపాలక ఉన్నత పాఠశాలలో పురపాలక చైర్‌పర్సన్ లోకేశ్వరి జెండాను ఎగరవేశారు. హెచ్ఎం మల్లికార్జున అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.
- **ఆదోని టౌన్:** పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు దేవా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు ఫయాజ్, నాగేశ్వర్‌రెడ్డి, చలపతి తదితరులు పాల్గొన్నారు.
- **ఆదోని అర్బన్:** పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు, పట్టణంలోని ఆదోని ఐఎంఏ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఓ.ఎం.కృష్ణమూర్తి, ఆదోని అవోపా వారిచే పట్టణంలోని శంకర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అవోపా పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, బలపాల కట్టలు, మిఠాయిలు పంచి పెట్టారు. ఆదోని పట్టణ అవోపా అధ్యక్ష కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, రఘు, కోశాధికారి వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

మంత్రాలయం రూరల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీపీ వై. గిరిజమ్మ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి జెండా ఆవిష్కరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ శివాంజల్, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సూర్జహాన్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాఘవేంద్ర పాల్గొన్నారు.

- **కౌతాళం:** స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు రజనీకాంత్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ అశోక్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద, అలాగే కౌతాళం పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీపీ అమరేష్, తోవిలో సర్పంచ్ నర్సమ్మ, కుంటనహాల్ జెడ్పీ పాఠశాల వద్ద చైర్మన్ రోషన్, ఎంఆర్‌సీ భవనం వద్ద ఎంఈఓ శోభరాణి, ప్రతిభ హైస్కూల్ వద్ద కరస్పాండెంట్ దూద్‌బాష, ఎంఆర్‌పీఎస్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు ఆనంద్, ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ కార్యాయలం వద్ద ఈఓ వాణి జాతీయ జెండా ఎగురవేశారు.
- **కోసిగి:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అయ్యమ్మ, సర్కిల్ కార్యాలయంలో సీఐ మంజునాథ్, ప్రభుత్వ హస్పెటల్‌లో డాక్టర్ అభిరూప్ జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.
- **పెద్దకడబూరు :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీవిద్య, సచివాలయం వద్ద సర్పంచ్ రామాంజినేయులు, పోలీస్‌స్టేషన్ ముందు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి, సీపీఐ కార్యాలయం ఎదుట ఆపార్టీ మండల కార్యదర్శి వీరేష్ జెండాను పండుగ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభావతి, ఎంఈఓ రామమూర్తి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆదోని మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి


ఆదోనిలో కోర్టు ఆవరణలో జెండాను ఎగురవేస్తున్న జడ్జి పి.జె.సుధ


పోలీసు ఉద్యోగాలు సాధించిన ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థులను సన్మానించిన సబ్ కలెక్టర్


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అవోపా పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, అవోపా సభ్యులు





ఆదోనిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కోసిగిలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ ఈరన్న, మంత్రాలయంలో గాంధీజీ, భారతమాత చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ వై. గిరిజమ్మ, పెద్దకడబూరులో జెండాను ఎగరవేసిన ఎంపీపీ శ్రీవిద్య

అంబరాన్నంటిన సంబరాలు

ఎమ్మిగనూరుటౌన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు వద్ద ఇన్‌చార్జ్ జడ్జి రాజేంద్ర బాబు, పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పార్టీ సీనియర్ నాయకుడు బుట్టా శివనీలకంఠ, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ గంగిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

- **ఎమ్మిగనూరురూరల్:** స్థానిక డీఎస్పీ కార్యాలయం అవరణలో ఇన్‌చార్జి డీఎస్పీ హేమలత జెండావిష్కరణ చేశారు. పట్టణ, రూరల్, ట్రాఫిక్, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లలో, ప్రభుత్వ, ప్రైవేట్, నవోదయ, గురుకుల పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.
- **నందవరం :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీదేవమ్మ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కేశవ, ఎంఆర్సీ కార్యాలయంలో ఎంఈఓ-2 రఘునాథ్ జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలోని సచివాలయం-1లో గ్రామ సర్పంచ్ తోట సావిత్రి, జెడ్పీటీసీ చక్రవర్తి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్ స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకల్లో ఎంసీడీఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.
- **గోనెగండ్ల:** ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీపీ. టీ.నసురుద్దీన్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అనంతసేనా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేశ్వరి, పోలీస్ స్టేషన్‌లో సీఐ విజయభాస్కర్, విద్యాశాఖ కార్యాలయ ప్రాంగణంలో ఎంఈఓలు రామాంజినేయులు, నీలకంఠ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యాక్టివిటి కార్యదర్శి బందేనవాజ్, నాయకులు గోవింద్, నదిముల్లా అధికారులు పాల్గొన్నారు.


గోనెగండ్లలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ టీ. నసురుద్దీన్


ఎమ్మిగనూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న సీనియర్ నాయకుడు బుట్టా శివనీలకంఠ


ఎమ్మిగనూరులో జెండా వందనం చేస్తున్న కమిషనర్ గంగిరెడ్డి, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి


ఎమ్మిగనూరు మండల పరిషత్ కార్యాలయంలో జెండావిష్కరణ చేసిన ఎంపీపీ గొల్ల కేశన్న


ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ కోర్టు వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జ్ జడ్జి రాజేంద్రబాబు


నందవరంలో గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ తోట సావిత్రి, జెడ్పీటీసీ చక్రవర్తి


ఎమ్మిగనూరు డీఎస్పీ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఇన్‌చార్జ్ డీఎస్పీ హేమలత


నందవరంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ లక్ష్మీదేవమ్మ

యువతకు స్ఫూర్తి సంగోలి రాయన్న


రాయన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి.మురళీ మోహన్ రెడ్డి

కోసిగి: స్వాతంత్ర్యోద్యమంలో క్రాంతి వీర సంగోలి రాయన్న పోరాటం యువతకు స్ఫూర్తి దాయకమని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పి.మురళీ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోసిగి మండలంలోని ఆర్లబండ గ్రామంలో సంగోలి రాయన్న జయంతిని గ్రామ పెద్దలు, యువతతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా సంగోలి రాయన్న, భక్త కనకదాసు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయన మాట్లాడుతూ బ్రిటీష్ వారిపై తిరుగుబాటులో ధైర్యసాహసాలతో పోరాటం చేసిన యోధుడు సంగోలి రాయన్న అని కొనియాడారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు


ప్రోత్సాహక బహుతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయుడు ఉస్మాన్

గోనెగండ్ల: మండల కేంద్రం గోనెగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2024-25 విద్య సంవత్సరం గాను పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు జె. ఉస్మాన్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈయన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తుంటారు. శుక్రవారం హెచ్ఎం నాగభూషణం చేతుల మీదులు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి వి. నందిని(563 మార్కులు)కి రూ.4వేలు, రెండవ బహుమతి వి. చైత్ర(548 మార్కులు) రూ.3వేలు, మూడవ బహుమతి ఎం. ఫయాజ్ బాషా(540 మార్కులు)కు రూ.3వేలు అందజేశారు. అలాగే 531, 522, 514 మార్కులు సాధించిన కె. ధరణీ, వి. వసంత్, వి. అంకితలకు ఒక్కొక్కరికీ రూ.వెయ్యి అందజేశారు. అలాగే గణితంలో వందకు వంద మార్కులు సాధించిన వి.నందిని, ఎం. ఫయాజ్ బాషాలకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున అందజేశారు. కాగా, ఉస్మాన్ ఇటీవల జరిగిన బదిలీల్లో కోడుమూరు పాఠశాలకు బదిలీపై వెళ్లారు.

దళిత వాడల అభివృద్ధిని మరిచిన ప్రభుత్వం


నిల్వ వున్న నీళ్లల్లోనే జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

కౌతాళం: దళిత వాడల అభివృద్ధిని ప్రభుత్వం మరిపోయిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. ఎరిగేరి గ్రామంలోని దళితవాడలో మౌలిక వసతులు కల్పించకపోవడంతో కాలనీ వాసులు రోడ్డుపై నిలిచిన మోకాళ్లలోకు నీళ్లల్లోనే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, వీరేష్, రాజు, చిన్న, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక ఎంబీ ఎరుషలేం చర్చి చారిటబుల్ ట్రస్ట్, ఎంబీ పొటెన్షియల్ యూత్ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 1,540 మంది రోగులను వైద్య నిపుణులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. 234 మందికి శస్త్ర చికిత్సల కోసం కర్నూలు ఆస్పత్రికి రెఫర్ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ సురేష్, రెవరెండ్ డాక్టర్ జయరాజు, సంఘ కార్యదర్శి భాస్కర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ


మాట్లాడుతున్న బుట్టారేణుక

ఎమ్మిగనూరుటౌన్: వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్, పోలింగ్ సిబ్బంది, శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు పాలక పక్షంతో మిలాఖత్ అయ్యి.. ఎన్నికల్లో దౌర్జన్యాలకు దిగి బహిరంగంగా రిగ్గింగ్ చేసుకోవడం ప్రజల్లో ఆందోళన కలిగించిందన్నారు. పోలింగ్ సరళిపై వెబ్‌కాస్టింగ్ సీసీ పుటేజి ఇవ్వాలని ప్రతిపక్షం అడిగినా ఇవ్వకపోవడం దారుణమన్నారు. దీంతో ఎన్నికల్లో ఇన్ని అక్రమాలు జరిగాయని స్పష్టమవుతుందన్నారు. మీడియా ప్రతినిధులను పోలింగ్ జరిగే గ్రామాల్లో రానియ్యకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. అధికార పక్షం చేసుకున్న రిగ్గింగ్ ప్రభుత్వం విడుదల చేసిన వీడియోలు, ఫొటోల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఓటు వేయకుండా చేశారు..

పులివెందుల జెడ్పీటీసీ అభ్యర్థి తుమ్మల మహేందర్ రెడ్డి తన ఓటు తాను వేసుకోకుండా అడ్డుకొని గృహనిర్బంధం చేయడం దేశ చరిత్రలోనే ఎక్కడ జరిగివుండదన్నారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి అనారోగ్యంతో వున్న కనీసం చెప్పులు వేసుకోనేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా ఇంటి నుంచి పోలీసులు లాక్కెళ్లారని దీనిపై రాయలసీమ డీఐజీ కోయ ప్రవీణ్ సమాధానం చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు, హత్యాయత్నాలు జరిగినా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా వుందన్నారు. నిజమైన ఓటర్లను పోలింగ్ కేంద్రాల్లో వెళ్లకుండా అడ్డుకొని దొంగ ఓట్లు వేసి అప్రజాస్వామ్యంగా జరిగిన ఈ ఓటింగ్‌ను ప్రజలు గమనించారన్నారు. త్వరలో ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు.

జనరల్ నాలెడ్జ్ పుస్తకాల విరాళం

కోసిగి: మండల పరిధిలోని వందగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చైతన్య రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను ఆ శాఖ కోశాధికారి నరసింహులు విరాళంగా అందజేశారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ కొరవంజమ్మ, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు కాల్వ లక్ష్మయ్య , పాఠశాల హెచ్ఎం ల సమక్షంలో విద్యార్థులకు రూ.5వేలు విలువ చేసే పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలన్నారు.